BHARATH SAMACHAR DIGITAL

1, సెప్టెంబర్ 2025, సోమవారం

భారత్ సమాచార్

# వరద సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నం: రాహుల్ రాజ్



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో భారీ వర్షాలు వరద ఉధృతికి దెబ్బతిన్న రోడ్డు, పంట పొలాలను సంబంధిత పంచాయతీరాజ్ ఈఈ నరసింహులు, రెవెన్యూ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడటం వల్ల ప్రకృతి విపత్తుల నేపథ్యంలో భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందన్నారు. రోడ్లు, కల్వట్లు, కాజ్ వేలు కోతకు గురై రవాణా స్తంభించిందన్నారు. యుద్ధ ప్రాతిపదిక తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునఃరుద్ధరించే పనిలో ఉన్నామన్నారు. శాశ్వత మరమ్మతులు, పంట నష్టాన్ని కూడా అంచనా వేస్తున్నామని త్వరలో నివేదికలు ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.

© 2025 Bharath Samachar